
పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు
సంపుటి : 01 | సంచిక : 169 | వరంగల్ | మంగళవారం, 24 మార్చి 2026 | పేజీలు : 02



సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్ 2





# ఆర్డీవో ఆఫీస్ ఆస్తులు జప్తు చేయండి

- అధికారులను ఆదేశించిన కోర్టు
- అడ్డుకున్న కార్యాలయ సిబ్బంది



**జనగామ, పాలకుర్తి వాణి :** భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో జాప్యం కావడంతో ఆర్డీవో కార్యాలయ జప్తునకు కోర్టు ఆదేశించింది. దీంతో బాధితులు, కోర్టు అధికారులు సోమవారం ఆర్డీవో కార్యాలయ వస్తువులను జప్తు చేసేందుకు రావడంతో కార్యాలయంలో కొంత గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా ఆర్డీవో గోపీరాం మాట్లాడుతూ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సంబంధిత శాఖకు తాము అప్పీల్ చేశామని, కోర్టు ఆదేశాల ప్రకారం బాధితులకు రావాల్సిన మొత్తాన్ని డిపాజిట్ చేయాలని కోరామని పేర్కొన్నారు. లేనిపక్షంలో కోర్టు ఆర్డర్ ప్రకారం నడుకుంటామంటూ సమాధానం ఇస్తూ అక్కడి వెళ్లిపోయారు. దీంతో బాధితులు, కోర్టు అధికారులు కార్యాలయంలోని వస్తువులను బయటకు తీసుకురాగా కార్యాలయ సిబ్బంది అడ్డు చెప్పడంతో తిరిగి లోపల పెట్టారు. తదుపరి కార్యాచరణ కోర్టు ఆదేశాల ప్రకారం ఉంటుందని బాధితులు తెలిపారు.



## ఇలాగైతే రాకపోకలు ఎలా!

జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో పలు రహదారులపై విరివిగా మొక్కజొన్న రాశులను రైతులు ఆరబోశారు. పెద్దతండా (బి), కొండాపురం శివారులో ప్రధాన రహదారులపై రాశులు ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా వాహనదారులు ఏమాత్రం ఏ ఆయా మార్గాల్లో వేగంగా వెళ్లిన టైర్లు జారుతున్నాయని వాపోతున్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - పాలకుర్తి, పాలకుర్తి వాణి

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి

■ **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**జనగామ, పాలకుర్తి వాణి:** కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్య లని త్వరతగతిన పరిష్కరించి వారికి సమాచారం అందించాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 207 వినతులు వచ్చాయి. కొడకండ్ల మండలానికి చెందిన బంగారు మల్లిఖార్జున్ , తండ్రి సోమయ్య అతను.. ఇంత వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయలేదని, ప్రస్తుతం వృద్ధ్యాప్య ఫించన్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ సదరు వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట గ్రామానికి చెందిన బేతి మాధవి ఆమె భర్త మురళి మృతి చెందారని, తాను నిరుపేదనని... తనకి వితంతు ఫించన్ మంజూరు చేయగలరని కోరుతూ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.

## రాముల వారి కళ్యాణానికి ముస్తాబైన ఆలయం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ను పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలోని చారిత్రక ప్రాంతమైన పాటి మీది ఆంజనేయ స్వామి ఆలయము శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు చేశారు. శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవానికి త్వరలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలవ పందిళ్లు, తాగునీటి సౌకర్యం, అన్నదాన కార్యక్రమం, సదుపాయాల కల్పనకు దృష్టిపెట్టారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం రామచంద్ర రావు రాష్ట్ర పార్టీ ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పాలకుర్తి నుండి బయలుదేరకుండా ముందస్తుగా బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడక ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను నెరవేర్చాలని ప్రజల పక్షాన కొట్లాడడానికి భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని తీసుకుంటే నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. ఆరు గ్యారెంటీలు ఇప్పటికైనా అమలు చేయాలని లేనియెడల అనేకమైనటువంటి ముట్టడి కార్యక్రమాలు తీసుకుంటామని భాజపా నాయకులు ఎప్పుడూ కూడా అరెస్టులకు భయపడరని తెలిపారు. అవసరమైతే జైలుకు వెళ్లిన సరే 6 గ్యారంటీలు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరేవరకు కొట్లాడుతామని అన్నారు. రైతు భరోసా పేరు మీద రైతులను నమ్మించి నట్టేట ముంచారని అన్నారు. రైతులు కనీసం యూరియా లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అన్నారు అరెస్టు అయిన వారిలో భాజపా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల నాయకులు ఇలబెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కవి భుజేందర్‌కు సత్కారం

పాలకుర్తి వాణి, హనుమకొండ : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ బహు భాష కవి సమ్మేళనం లో జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కవి కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ పాల్గొని "నిజాన్ని నిర్భయంగా చెప్పేదే కవిత" అనే శీర్షికతో కవితా గానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ ఏసీపీ విజయ్ కుమార్ చేతుల మీదుగా కవి భుజేందర్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ మహమ్మద్ సిరాజోద్దీన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆచార్య వెలిదండి రవికుమార్, బీటవరం శ్రీమన్నారాయణ, అన్వర్, పోతన చారి, వివిధ రాష్ట్రాలకు చెందిన కవులు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.






## బ్రహ్మోత్సవాల్లో కానరాని వీధి దీపాలు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వలిమిడిలో సీతా రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అయితే గుడి నుండి దేవుడు గుట్టపైకి వెళ్లే పలు చోట్ల గ్రామపంచాయతీ అధికారులు విద్యుత్ లైట్లు ఏర్పాట్లు చేయలేదు. కలెక్టర్ జిల్లా స్థాయిలో బ్రహ్మోత్సవాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించిన కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజే వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. పలువురు గ్రామ కార్యదర్శికి ఫోన్ చేస్తే ఆయన స్పందించలేదని వాపోతున్నారు.

## టెన్త్ పరీక్షలను పరిశీలించిన కలెక్టర్



**జనగామ, పాలకుర్తి వాణి :** పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్, సెయింట్ ఆల్ఫోన్సస్ హెచ్ఎస్, సెయింట్ మేరీస్ హెచ్ఎస్ పాఠశాలలను కలెక్టర్ సందర్శించి, పరీక్షల సరళిని పరిశీలించారు.

# ఆరోగ్యవంతమైన గ్రామమే లక్ష్యంగా..




**పాలకుర్తి వాణి, నర్మెట :**

ఆరోగ్యవంతమైన గ్రామమే లక్ష్యంగా సర్పంచ్ పనిచేస్తున్నారని నర్మెట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అబ్బయ్య అన్నారు. మండలంలోని ఆగాపేట గ్రామంలో మెడికవర్ హాస్పిటర్ వరంగల్ వారి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ డా. పగిడిపాటి రాజు సహకారంతో ప్రపంచ క్షయ వ్యాది దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ అబ్బయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఆర్యోగవంతంగా ఉండాలని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం మంచిదని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పినట్లు ఎంత ధనవంతులైన సరే ఆరోగ్యకరంగా ఉంటేనే అన్ని ఉంటాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. దీనిలో బీపీ, షుగర్, టీబీ లక్షణలు, నివారణ మార్గాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా. అభియాన్, డా.ఆగస్త్యా, డా. నవీన్ కుమార్, ఎంపీడీవో మల్లికార్జున్, మండల వైద్యాధికారి డా. సిద్ధారెడ్డి, ఉపసర్పంచ్ సోక్కం అనిల్ కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి లోని లబ్ధిదారుల మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాలకుర్తి గ్రామ లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సలీం, పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పన్నీరు వెంకన్న, గుంజె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341